తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
19-03-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 53
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

ఇలాంటి సినిమాలు చేయడానికి హీరోలు
## భయపడుతున్నారు



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి తాప్సీ పన్ను ఎప్పుడు ముక్కుసూటిగా మాట్లాడటంలో ముందుంటారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సినీ పరిశ్రమలో హీరోల మనస్తత్వంపై చేసిన వాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. హీరోయిన్లకు ప్రాధాన్యత ఉన్నసినిమాల్లో నటించేందుకు హీరోలు భయపడుతున్నారని ఆమె బాంబు పేల్చారు.



## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో
# సిట్ వేశాం

3

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

రాహుల్, ప్రియాంకలతో
## సీఎం రేవంత్, ఎంపీల భేటీ

- డ్రగ్స్ కేసులో 'సిట్' వేశాం...
- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్

2

## మూసీ ప్రక్షాళన పేరుతో
# లక్షన్నర కోట్ల దోపిడీ

### డిపిఆర్ లేదు.. ప్రణాళిక లేకుండా ఎలా?



- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

3





## మూసీ నిర్వాసితులకు అదే ప్రాంతంలో అపార్టుమెంట్

3

- కేటీఆర్ చిట్‌చాట్‌కు ఉప



### బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయింపు

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని

3

వరదల నివారణకు ప్రత్యేక
# నోడల్ ఏజెన్సీ



- ఆధునిక పరిజ్ఞానంతో వరదలను అడ్డుకునేందుకు పటిష్ట చర్యలు
- ప్రకృతి వైపరీత్యాలతోపాటు మానవ తప్పిదాలతోటే వరదలు
- 2024 సెప్టెంబర్‌లో సంభవించిన వరదల ఉధృతితో భారీ నష్టం
- మున్నేరు ఉప్పొంగడంతో అతలాకుతులమైన ఖమ్మం జిల్లా
- తల్లి లాంటి నదుల పరిరక్షణకు సంఘటితంగా కృషి
- మూసీ నది పునరుద్ధరణ చరిత్రాత్మక ఘట్టం
- రాష్ట్ర అభివృద్ధిలో కృష్ణా, గోదావరి నదుల పాత్ర కీలకం

**హైదరాబాద్, మార్చి 18, సిరి న్యూస్‌టుడే:** వర్షాకాలంలో సంభవించే వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని నీటిపారుదల, పౌర సరఫరాల శాUల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకనుగుణంగానే ప్రత్యేకించి నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థలో కేంద్ర జలవనరుల

మిగతా 3వ పేజీలో..

## గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

2

తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం.. చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని వివక్షం గవర్నర్‌ను అవహేళించేందుకు కూడా రాని కెసిఆర్

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు



- రాజ్యసభ ఓ ఓ పెన్ యూనివర్సిటీ
- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
- మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం
- దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు

**న్యూఢిల్లీ,మార్చి18, సిరి న్యూస్‌టుడే:** రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని,

మిగతా 3వ పేజీలో..



## రాష్ట్రం సిగలో మరో మణిహారం

2

- 2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట
- నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్



### గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పిస్తారా

- మండిపడ్డ బిజెపి నేత

**హైదరాబాద్,మార్చి18, సిరి న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించిందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం హామీల ఎగవేత డిక్లరేషన్‌గా ఉందని విమర్శించారు.

మిగతా 3వ పేజీలో..

ఆర్టీసీ ఉద్యోగులకు
## సంస్థ షాక్

2






## ఉగాది పచ్చడి వైశిష్ట్యం

**శ్రీశైలం,మార్చి18, సిరి న్యూస్‌టుడే:** తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది

మిగతా 2వ పేజీలో..

మూసీ ప్రక్షాళనపై
## అసెంబ్లీలో వాదోపవాదాలు

- మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్
- డిపిఆర్ సిద్ధం చేశామన్న



2



## రాహుల్, ప్రియాంకలతో
# సీఎం రేవంత్, ఎంపీల భేటీ

- **డ్రగ్స్ కేసులో 'సిట్' వేశాం**
- **నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్**
- **2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు**
- **దిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ, మార్చి 18, సిరి న్యూస్‌టుడే:**

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో తమ ప్రమేయం ఏ లేదు.. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా, సీఎం రేవంత్ రెడ్డి ఎదురుపడగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కర్, రఘురాం రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదిత

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

మొదటిపేజీ తరువాయి

ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు

వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహా ఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్ధకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం` తీపి అనేది సంతోషానికి, ఉప్పు` జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు` చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు` పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు` కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు. ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంక దళ బక్షణమ' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.




# ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ షాక్

**హైదరాబాద్ , మార్చి 18, సిరి న్యూస్‌టుడే:**

ఆర్టీసీ ఉద్యోగులు, అధి కారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్‌ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. గతంలో ఈ స్కీమ్ ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేవారు.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

- **తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం**
- **చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం**
- **సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం**
- **గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్**
- **ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు**
- **కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి**
- **జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా**
- **గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం**

**హైదరాబాద్,మార్చి18, సిరి న్యూస్‌టుడే:**

గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆరఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్టానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆరఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందు కెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు

మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయి హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆరఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ.1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ` ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ `2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించకపోతే తర్వాత తరాలు మనల్ని క్షమించవని హితవు పలికారు. ఇది నవశకానికి నాంది పలుకాల్సిన సమయమని నొక్కిచెప్పారు. అధికారం కోల్పోయామనే దు:ఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదని ఆగ్రహించారు. అందుకే ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అన్ని రంగాల మేధావులతో సమన్వయం చేసుకుని తెలంగాణ రైజింగ్`2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకున్నామని వివరించారు. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

- **మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆరఎస్**
- **రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి**
- **డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,మార్చి18, సిరి న్యూస్‌టుడే:**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆరఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆరఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆరఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ది కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆరఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది. సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా రూ. 16వేల కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రూ.లక్షన్నర కోట్లు అని చెప్పారు. మొదటి దశ రూ.7వేల కోట్లు అంటున్నారు.. ఇంకా ఎన్ని దశలు ఉంటాయి? ఎన్ని నివాసాలు కూలుస్తారు? మంత్రి 1,435 నిర్మాణాలు అన్నారు..



గెజిట్‌లో 10వేల నిర్మాణాలు అని పేర్కొన్నారు. వీటిలో ఏది కరెక్ట్?. మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. అందులో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం.'అని కేటీఆర్ ప్రశ్నించారు. శాసనసభ నుంచి బీఆరఎస్ వాకౌట్ చేసింది. మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. 'ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.. ప్రణాళికలు లేవు. ఏడీబీ రుణం ఇవ్వలేదు. రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి మేం వ్యతిరేకం. ప్రభుత్వ వైఖరికి నిరసన

# రాష్ట్రం సిగలో మరో మణిహారం

- **2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**
- **రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట**
- **నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**
- **వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్**
- **22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం**

**హైదరాబాద్,మార్చి18, సిరి న్యూస్‌టుడే:**

రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు




అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్ల దోపిడీ

- డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా?
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్, మార్చి18, సిరి న్యూస్‌టుడే:**

మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంలో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంలో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు.

**పారదర్శకత లేని నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తాం**

మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభు...

## బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయింపు

- ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
- అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని

**హైదరాబాద్,మార్చి18, సిరి న్యూస్‌టుడే:**



జనాభా లో 50 శాతం ఉన్న బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, బిఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్‌లు అయిపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్ధత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పే

## గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పిస్తారా

**మొదటిపేజీ తరువాయి**



రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకుంది తప్పితే.. అభివృద్ధికి సంబంధించిన దిశా దశ లేదని ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.'అప్పుల కుప్పలా రాష్ట్రం ఉంటే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని భ్రమలు కల్పిస్తున్నారు. ఇది ఎట్లా సాధ్యమో చెప్పాలి. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు 5 శాతం పడిపోయాయి. ఆర్థిక క్రమక్షణ లేని.. అప్పుల జాతర రాష్ట్రంలో నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పాలన రైతుల పట్ల యమపాశంగా మారింది. ఉత్తర తెలంగాణలో జరిగిన పంట నష్టానికి పరిహారం ఇంత వరకూ ఇవ్వలేదు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు' అని అన్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,మార్చి18, సిరి న్యూస్‌టుడే:**

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

## మూసీ నిర్వాసితులకు అదే ప్రాంతంలో అపార్టుమెంట్

- కేటీఆర్ చిట్‌చాట్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి కౌంటర్

**హైదరాబాద్, మార్చి 18, సిరి న్యూస్‌టుడే:**



మూసీ పునరుజ్జీవం ఒక సామాజిక బాధ్యత.. మురుగు నీరు, ఈగలు, దోమలు, రోగాల మధ్య దయనీయ పరిస్థితుల్లో బతుకుతున్న పేదల జీవితాలను మార్చాలనేదే ప్రభుత్వ సంకల్పం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మూసీపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిట్ చాట్‌కు ఆయన అసెంబ్లీలో కౌంటర్ ఇచ్చారు. మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్న వారు పేదలు అదే మురికి కూపంలో ఉండాలని కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. నివాసాలు కోల్పోయే ప్రతి పేద కుటుంబానికి పట్టా ఉన్నా లేకపోయినా అదే ప్రాంతంలో అపార్ట్మెంట్లు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. అంతేకాక అక్కడి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని, వారి పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించి ఉజ్వల భవిష్యత్తును అందిస్తామని వివరించారు. హైదరాబాద్ నగరానికి మణిహారంగా మూసీని తీర్చిదిద్దుతుంటే ప్రతి అడుగులో అడ్డుపడటం సరికాదన్నారు. పేదవాడు పేదవాడిగానే ఉండాలి, మురికిలోనే బతకాలి అనే ధోరణి ప్రతిపక్ష పార్టీ నాయకులు వీడాలని ఆయన హితవు పలికారు. ఈ మహా యజ్ఞం ద్వారా మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మూసీ నది ప్రక్షాళన దిశగా ఈ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అత్యంత పారదర్శకంగా ఉన్నాయని, నదిలోకి వచ్చే ప్రతి నాలా వద్ద ఎస్టీపీలను ఏర్పాటు చేసి మురికినీటిని పూర్తిగా శుద్ధి చేసిన తర్వాతనే మూసీలోకి గోదావరి నీటిని వదులుతామని తమ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో చాలా స్పష్టంగా వివరించామని చెప్పారు. దీనిపై ప్రజల నుంచి, మేధావుల నుంచి వచ్చే మెరుగైన సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకోవడానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. గండిపేట నుంచి బాపు సరోవర్ వరకు మొదటి దశలో చేపడుతున్న ఈ పునరుజ్జీవ కార్యక్రమం కేవలం ప్రచార ఆర్భాటం కోసం చేస్తున్నది కాదని, మహాత్మా గాంధీ చెప్పినట్టు ప్రతి నిర్ణయంలోనూ అత్యంత పేదవాడి కన్నీళ్లు తుడవాలనే సంకల్పంతోనే తాము ముందుకు సాగుతున్నామని మంత్రి భట్టి చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలోని పేద ప్రజలకు అత్యుత్తమమైన హైజీనిక్ వాతావరణాన్ని కల్పించి, వారిని ఈ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేయడమే తమ లక్ష్యమన్నారు. విపక్షాలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయకుండా పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపే ఈ బృహత్తర కార్యక్రమాన్ని అభినందించాలని కోరుతున్నానన్నారు.బీఆరఎస్ నేతల మాదిరిగా తాము ప్రచార ఆర్భాటం చేయమని, మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వివరాలన్నీ వెబ్‌సైట్‌లో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా సలహాలు సూచనలు ఇవ్వవచ్చు.. మంచి సలహాలు ఉంటే స్వీకరించి ముందుకు వెళతాం అని భట్టి విక్రమార్క చెప్పారు.

## వరదల నివారణకు ప్రత్యేక నోడల్ ఏజెన్సీ

**మొదటిపేజీ తరువాయి**



సంఘం, కృష్ణా, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వరద మైదానాల జోనింగ్‌పై జరిగిన ప్రాంతీయస్థాయి శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర జలసంఘం ప్రతినిధి మాధురీయా, కేఆరఎంబీ చైర్మన్ బి.పి.పాండే, జి.ఆర్.ఎం.బి చైర్మన్ బిశ్వాస్, పోలవరం ప్రాజెక్టు మెంబర్ సెక్రటరీ ఎం.రఘురాంలతోపాటు ప్రకృతి విపత్తుల నిర్వహణాధికారులు. ఐ.టి, ఎనఐటిలతోపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయాలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు. కేంద్ర జలసంఘం చైర్మన్ అనుపమ ప్రసాద్ సందేశాన్ని సి.డబ్లు.సి గ్రీష్మ కృష్ణన్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ ఆధునిక పరిజ్ఞానంతో వరదల వల్ల సంభవిస్తున్న విపత్తులను అరికట్టేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలకు ఉపక్రమించిందని వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు మానవ తప్పిదాలతోనే తరచుగా వరద విపత్తులు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**రాష్ట్రంలో భారీ ఎత్తున నష్టం**

2024 సెప్టెంబర్‌లో సంభవించిన వరదల ఉధృతికి రాష్ట్రంలో భారీ ఎత్తున నష్టం సంభవించిందని, కిందటేడాది మున్నేరు ఉప్పొంగడంతో ఖమ్మం పట్టణంలోనీ పలు కాలనీలు అతలాకుతలం కావడంతోపాటు పెద్ద ఎత్తున పంట పొలాలు ధ్వంసమయ్యాయని, పశు పక్ష్యాదులు విగత జీవులుగా మారాయని ఆయన గుర్తు చేశారు. 2024 వరదల విపత్తు సంభవించిన నేపథ్యంలో తాను స్వయంగా ఖమ్మం జిల్లాను సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ మున్నేరు నది ఉప్పొంగి 36 అడుగుల ఎత్తుకు నీరు చేరడంతో ఖమ్మం పట్టణం అతలాకుతలం అయిందని, అక్కడి కుటుంబాలు వారసత్వంగా నిర్మించుకున్న ఇండ్లుపై కప్పుల వరకు మునిగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. 110కి పైచిలుకు గ్రామాలు ముంపునకు గురికావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు రక్షణార్ధం కొండలు, గుట్టలు,ఇంటి పై కప్పుల మీదకు చేరి పడవల కోసం నిరీక్షించిన ఉదంతం తనను ఎంతో కలచివేసిందన్నారు. ఆ వరదల విపత్తుకు 29మంది మృత్యువాతపడ్డారని, రూ.5,438 కోట్ల నష్టం వాటిల్లడంతోపాటు 20 లక్షల ఎకరాల్లో పంట నీటిపాలైందని ఆయన గణాంకాలతో వివరించారు. దీనికితోడు 1023 కి.మీ రహదారులు, 257 వాగులు, చెరువులు దెబ్బతిన్నాయన్నారు. ఖమ్మం జిల్లాలో 30 ఏండ్లుగా ఇటువంటి విపత్తు చవి చూడలేదని ఉత్తమ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాకాలంలో భద్రాచలం సమీపంలోని గోదావరి నది ప్రమాద స్థాయిని మించి వరద ఉధృతి రావడంతో భద్రాచలంనెల్లిపాక రహదారి తెగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ వరదల ప్రభావం 29 జిల్లాలపై పడిందన్నారు. ఇవి గణాంకాల కోసం చెప్పడం లేదని, ఈ నష్టం ప్రజల మనో వ్యధకు అద్దం పడుతోందని ఆయన తెలిపారు. భారీ వర్షాలు, తుఫాన్‌లతో వచ్చే విపత్తుల కంటే సహజసిద్ధంగా ప్రవహించే కాలువల ప్రవాహాన్ని ఆక్రమణల ద్వారా అడ్డుకోవడంతోటే తీవ్రంగా నష్టం వాటిల్లుతోందని చెప్పారు. తల్లి లాంటి నదుల పరిరక్షణకు సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విపత్తులు పునరావృతం కాకుండా శాస్త్రవేత్తలు ఏఐ, జిఐఎస్‌ల వంటి ఆధునిక పరిజ్ఞానంతో సురక్షిత మార్గాలు అన్వేషించాలని కోరారు మూసీ నది భాగ్యనగరానికి జీవనాడి అని, అటువంటి నదిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. సెంట్రల్ వాటర్ కమిషన్ సూచించిన విధంగా సీడబ్ల్యూసీ ప్రొటెక్టెడ్ జోన్, రెగ్యులేటరీ జోన్, వార్నింగ్ జోన్‌లుగా అమలు చేస్తామని తెలిపారు. ఫ్లడ్ ప్లెయిన్ జోనింగ్ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, సుస్థిర అభివృద్ధికి మార్గమని అన్నారు. మూసీ నది రెజువెనేషన్ ప్రాజెక్ట్ దేశంలోనే అతిపెద్దదని, పట్టణ నది పునరుద్ధరణ ప్రాజెక్టులలో ఒకటిగా మంత్రి పేర్కొన్నారు. ఈనెల 13న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఫేజ్ 1 ప్రణాళికలు విడుదలయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో సీడబ్ల్యూసీ మార్గదర్శకాలను పూర్తిగా అమలు చేసి, మూసీ నది పరిధిలో ప్రొటెక్టెడ్, రెగ్యులేటరీ జోన్‌లను గుర్తిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో కృష్ణా , గోదావరి నదులు ముఖ్య భూమిక పోషిస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

**మొదటిపేజీ తరువాయి**



సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ (ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

# మహిళల స్వావలంబనకు కృషి సింధు ఆదర్శ్ రెడ్డి

- శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహం నింపిన మాజీ కార్పొరేటర్
- వెదురు తో హస్తకళా తయారీ , పర్యావరణ హిత దీపాల తయారీపై అవగాహన



**రామచంద్రపురం, మార్చి 18 ( సిరి న్యూస్ ):**

మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కీలకమని మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు ప్రోత్సాహం అందించారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, సురక్ష సేవా సంఘం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెదురు తో హస్తకళా తయారీ , వాటి నిర్వహణ, అలాగే పర్యావరణానికి అనుకూలమైన దీపపు షెడ్ తయారీపై గ్రామీణ మహిళలకు ప్రాయోగిక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళలకు ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, పటాన్చెరు నియోజకవర్గ పాస్టర్ల అధ్యక్షులు ప్రశాంత్, విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహలత, సంగారెడ్డి జిల్లా సురక్ష సేవా సంఘం ఇంచార్జి ఆరతి, వైడీసీ ఇంచార్జి తులసి తదితరులు




పాల్గొన్నారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి గ్రామీణ మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలి



**నేరడిగొండ,సిరి న్యూస్:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు' సహా అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దార్ ఎంఏ. కలీమ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం అందలేదని విమర్శించారు. రైతులకు రైతుభరోసా నిధులు విడుదల చేయకపోవడం, ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయమని మండిపడ్డారు. అలాగే మహిళలకు ఇస్తామని ప్రకటించిన రూ.2500 ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించి, హామీలను నెరవేర్చకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, సురేష్, మండల ప్రధాన కార్యదర్శి రజింత్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, పెద్ద బుగ్గరం ఉప సర్పంచ్ జలపాత్, వార్డు మెంబర్ ధన్ రాజ్, సీనియర్ నాయకులు పి.వి. రమణ, బక్రే శంకర్, పరశురాం, శ్రీధర్ రెడ్డి, ధృవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

**గుడిహత్నూర్,సిరి న్యూస్:**

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం అవుతుందని గుడిహత్నూర్ సర్పంచ్ సర్పంచ్ ఆడే శీల అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక, నార్కోటిక్ డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రత 'అరైవ్ అలైవ్', గ్రామాల్లో సీసీ కెమెరాల అవసరంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు సరైన అవగాహన లేకపోవడంతో గంజాయి సాగు వైపు మళ్లుతున్నారని తెలిపారు. కఠిన శిక్షలపై అవగాహన కల్పిస్తే గంజాయి సాగును నియంత్రించవచ్చని చెప్పారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు విషయంపై స్థానిక ఎస్సై శ్రీకాంత్‌తో చర్చించి ముందుకు సాగుతామని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీసు బృందాన్ని అభినందించారు.

# విద్యార్థుల ప్రతిభను సమాజం తప్పక గుర్తిస్తుంది

## ఎంఈఓ రాజేశ్వరరావు

**సత్తుపల్లి,సిరి న్యూస్**



విద్యార్థులు తమలోని అంతర్గత ప్రతిభను ప్రదర్శించినప్పుడు సమాజం తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తుందని సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు అన్నారు. బుధవారం సత్తుపల్లి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం జిల్లా వేమన ఫౌండేషన్ పంపించిన ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన 'వేమన పద్య గళార్చన'కార్యక్రమం విశేషాలను తెలుసుకున్న అనంతపురం వేమన ఫౌండేషన్ స్పందించి 250 ప్రశంసా పత్రాలు, మెడల్స్ పంపించడం అభినందనీయమన్నారు. ఇది విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. అనంతరం గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదనరాజు మాట్లాడుతూ గత పదేళ్లుగా వేమన శతకంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో రెండవ తరగతి విద్యార్థుల నుంచి ఉన్నత పాఠశాలల విద్యార్థుల వరకు వేమన శతకం పద్యాలను నేర్చుకుని చదవడం, రాయడం, అవధానాలు చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెంపొందించుకుంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో వేమన శతక పద్య గళార్చన కార్యక్రమంలో తమ పాఠశాల నుంచి 350 మంది విద్యార్థులను పాల్గొనేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యానికి చెందిన పులి అరుణ శ్రీనివాసరావు, శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమై ఆహార అలవాట్లు కలిగి ఉండాలి

**కాగజ్ నగర్,సిరి న్యూస్**

విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈకో క్లబ్, వృక్షశాస్త్ర విభాగం సంయుక్తంగా బుధవారం ఫ్రూట్ సలాడ్ తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోజువారీ ఆహారంలో తాజా పండ్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యకరమైన, సుస్థిరమైన ఆహార పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ దేవేందర్ రెడ్డి వీరమల్ల మాట్లాడుతూ పండ్లు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు ప్రధాన వనరని, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# 43,35,000 తై బజార్ కైవసం

**తూప్రాన్ మార్చ్ 18 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజు ఉదయం 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ మరియు పశువుల సంత బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి నిర్వహించారు తై బజార్ వేలమునకు గాను రెండు డీడీ లు రాగా గత ఆర్థిక సంవత్సరం రూ.36,20,000/– లకు ఉన్నందున మొత్తానికి 10% పెరుగుదల కలుపుకొని రూ 39,82,000/– ల రూపాయలతో వేలం పాట ప్రారంభించగ వేలం లో ఇద్దరు వ్యక్తులు 1 తుమ్మల గణేష్ 2. మన్మరొల్ల నాగరాజు పాల్గొన్నారు ఇందులో అత్యధికంగా మన్మరొల్ల నాగరాజు 43,35,000/– లకు




పాట పాడి వేలమును కైవసం చేసుకున్నాడు పశువుల సంత వేలముకు ఒక్క సభ్యుడు మాత్రమే డీడీ సమర్పించిగ ఈ రోజు పశువుల సంత బహిరంగ వేలాన్ని వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు తేదీ 25.03.2026 బుధవారం రోజు ఉదయం 11.00 గంటలకు వేలం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- సమిష్టి బాధ్యతతోనే గంజాయి నిర్మూలన

**ఆదిలాబాద్ సిరి న్యూస్:**



సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలు, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సెంట్రల్ (టీఎన్జీవోస్) గార్డెన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. సమాజంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని, ప్రతి గ్రామంలో వాటి ఏర్పాటు కోసం చైతన్యం కల్పించాలని తెలిపారు. గంజాయి సాగు చేసే రైతులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే కొంత మంది రైతుల వివరాలను ఉన్నతా ధికారులకు పంపి వారి సంక్షేమ పథకాలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాలపై తీర్మానాలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ 'అరైవ్.. అలైవ్' నినాదంతో రోడ్డు నిబంధనలు పా టించాలని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. గంజాయి సాగు, విక్ర యాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తె లంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చడంలో భాగంగా 'ఈగల్ ఫోర్స్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి కేసుల్లో 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని చెప్పారు. మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు, బాల్య వివాహాలను అరికట్టడంలో షీ టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, గత మూడు నెలల్లో 25 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు వివరించారు. డ్రగ్స్‌కు బానిసైన వారికి రిమ్స్, డవ్ సెంటర్లలో కౌన్సిలింగ్, డీ–అడిక్షన్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం గంజాయి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మా ణానికి కృషి చేద్దామని కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్ర మంలో ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.సీతారాం, అదనపు ఎస్పీ పి.కృష్ణమూర్తి, సీఐ ప్రకాష్ రెడ్డి, ఏఎస్పీలు సురేందర్ రావు, మౌనిక, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ జీవన్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పం చులు, కౌన్సిలర్లు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**హత్నూర సిరి న్యూస్:**

వేసవిలో మంచి నీటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులు ఏఈ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ పాషా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హత్నూర గ్రామపంచాయతీ కార్యాల యంలో స్థానిక సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య, కార్యదర్శి కలిసి మంచినీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. వారు మాట్లాడుతూ వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ సమ యానికి నీటి సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు ఎదురైతే గ్రామపంచాయతీ నిధుల నుంచి బోరు మోటర్లు, పైప్ లైన్లు సరిచేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ పండుగ లక్ష్మి రవికుమార్, మండల మైనార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ మేరాజ్, వార్డు సభ్యులు నల్లోల్ల నాగేష్, కరోబార్ సాబేర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

**• జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల:** పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు



బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కేజీబీవీని మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి సందర్శించారు. అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠ్యాంశాలలో వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల కోసం వేసవిలో సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాల్లో పాటలు, ముత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రామ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్షల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ సమర్థవంతంగా నిర్వహించాలి

**• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల:** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఉప తహశీల్దార్ కు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండి అర్హత గల ప్రతి పౌరుడి వివరాలు ఓటరు జాబితాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అనర్హులు, డూప్లికేట్ నమోదు, మరణించిన, చిరునామా మారిన వారి వివరాల తొలగింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆ దిశగా జిల్లా అధికారులు అవసరమైన మార్గదర్శకాలను అందించాలని తెలిపారు. ఫారం-6,7,8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అవసరమైన చోట ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వృద్ధులు, వికలాంగులు, బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**నేరడిగొండ:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి కల్పించాలని ఎంపీడీఓ శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని కుంటాల ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం తయారీ, వంటశాల గది, నిల్వ సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం పోషకాహారం అందించాలని, ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ పడకూడదని సూచించారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ శ్యామ్ సుందర్ రెడ్డి, హెచ్ఎం అంబారావు, వార్డెన్ ప్రదీప్ ఉన్నారు.



# మాదకద్రవ్యాలతో భవిష్యత్తు ప్రశ్నార్థకం



**నేరడిగొండ:** మాదకద్రవ్యాలతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ శివ నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్త మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం నేరడిగొండ, వడూర్, తేజాపూర్ కోర్టికల్(బి) గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాల గురించి వివరించారు. ఆయా గ్రామాల ప్రజలతో పాటు యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇచ్చోడ సీఐ రమేష్, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి



**• జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల:** ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్న కార్యక్రమం పురోగతిని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్‌లో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి శుభ్రత పనుల నిర్వహణ తీరుపై స్థానిక ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా కాలువలు పొంగి పొర్లడంతో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఇంటి నిర్మాణంలో అవలంభించాల్సిన నిబంధనలను లబ్ధిదారులకు వివరించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ, సీతారాంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సామరస్యానికి ప్రతీక

**ఇచ్చోడ:** పవిత్ర రంజాన్ మాసం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. ఇచ్చోడ పట్టణ కేంద్రంలో జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో నిష్టగా అల్లాహ్పై భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష నిర్వహిస్తారని, ఈ రంజాన్ మాసంలో వారి ప్రార్థనలతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ తొడసం దౌలత్ రావు, చిట్యాల గంగన్న, సంతోష్, కాడే సంతోష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

## విద్యార్థులకు పురస్కారాల ప్రదానం




**కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు, హిందీ విభాగాల ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి వేడుకలు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. వేడకల్లో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించగా, పలువురు విద్యార్థులు కవితలను వినిపించి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం కళాశాలలో ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.లక్ష్మీనరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ డి.జనార్ధన్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.శారద, లెక్చరర్లు ఎం.రాజేశ్వర్, టి.దత్తాత్రేయ, డాక్టర్ వి.దేవేందర్, జె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది మాంసం విక్రయం

## ముగ్గురు అరెస్టు

**, సత్తుపల్లి:** పెనుబల్లి మండలంలో అడవి పందిని వేటాడి మాంసం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఫారెస్ట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫారెస్ట్ అధికారుల వివరాల ప్రకారం.. పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామ శివారులోని పులిగుండాల ప్రాజెక్ట్ సమీపంలో ఉన్న వరి పొలంలోకి అడవి పంది రావడంతో కొంత మంది వ్యక్తులు పొలం చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చి వేటాడినట్లు తెలిపారు. అనంతరం ఆ మాంసాన్ని విక్రయిస్తున్న సమయంలో దాడి నిర్వహించి ఐదుగురిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. దాడిలో భాగంగా వారి వద్ద నుంచి సుమారు 50 కిలోల అడవి పంది మాంసం, రెండు బైకులు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడటం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెద్దవాగు ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురండి

**ఉద్యమ కెరటం, అశ్వరావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట



మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టును బీజేపీ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు తంబళ్ల రవి మాట్లాడుతూ ప్రాజెక్టు కట్ట తెగి రెండేళ్లు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు పునర్నిర్మాణ పనులపై ప్రభుత్వం దృష్టి సారించలేదని విమర్శించారు. వరదలతో నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం జరగలేదని, ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన రింగ్ బండ్ కూడా భవిష్యత్తులో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా అందలేదని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కట్ట నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బాధిత రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు ముత్యాలరావు, కారం రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో "కేరళ స్టోరీ 2" ప్రత్యేక ప్రదర్శన

**ఉద్యమ కెరటం, కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ పట్టణంలో బుధవారం హిందూ




జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో "కేరళ స్టోరీ 2" సినిమా ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా హిందూ మహిళలు, కళాశాలలు, పాఠశాల విద్యార్థినుల కోసం ఏర్పాటు చేశారు. సమాజంలో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ప్రదర్శనను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుత కాలంలో యువతులు జాగ్రత్తగా ఉండాలని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థినులు హాజరై చిత్రాన్ని వీక్షించారు. అనంతరం నిర్వాహకులు అవగాహన సందేశాలను పంచి, సమాజంలో జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరమని సూచించారు.

## రైతులు కంపోస్ట్ ఎరువులు వినియోగించాలి



**తాండూర్:** రైతులు కంపోస్ట్, పశువుల ఎరువులను తప్పనిసరిగా వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ. సురేఖ అన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ గ్రామాన్ని ఎంపిక చేసి, గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు సేంద్రియ సాగు పద్ధతులపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం రైతులకు కిట్లు, పుస్తకాలు, ఐడీ కార్డు, పెన్, బ్యాగ్, క్యాప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వ్యవసాయ అధికారి సుష్మ, ఏఈఓ శంకర్, గోపాల్ నగర్ గ్రామ సర్పంచ్ గట్ల నర్సయ్య, ఉప సర్పంచ్ గాజుల సునీత, కృషి సఖి, రైతులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ




**ఉద్యమ కెరటం, తాండూర్:** ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని, హిందూ ముస్లింలు సోదరభావంతో ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా అన్నారు. బుధవారం తాండూర్ ఐబి మసీద్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది పేద మహిళలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, మాజీ సహకార సంఘం డైరెక్టర్ ఎంఏ రఫ్, బుగ్గ టెంపుల్ డైరెక్టర్ కొరాల శంకర్, కాంగ్రెస్ యువజన నాయకులు మోహ, నియాజ్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బోర్ వేల్ ఏర్పాటుతో నీటి సమస్య పరిష్కారం



**జైనూర్:** మండల కేంద్రంలోని పవర్ హౌస్ కాలనీలో గత కొంత కాలంగా నీటి సమస్యతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన సర్పంచ్ కడప ప్రకాష్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు కాలనీలో బుధవారం బోర్ వేల్ వేయించారు. గ్రామ పంచాయతీ నిధులతో స్థానికుల నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడప ప్రకాశ్, ఉప సర్పంచ్ డోంగ్రే ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, పాలకవర్గ సభ్యులు షేక్ రహీం, షేక్ శఫీక్ అన్సారీ, మార్సుకోల దేవరావు, నాయకులు కొటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతిట కల సాకారం



**గుడిహత్నూర్:** ఇందిరమ్మ పథకంతో పేదల సొంతిట కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోథ్ నియోజకవర్గ ఆడే గజేందర్ అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని నేరడిగొండ తండా గ్రామంలో ఆడే జ్యోతి, గణేష్, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు గృహాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, సాసనే మాధవ్, పాక్స్ మాజీ చైర్మన్ ముండే గణేష్, ఆడే జైపాల్, రాథోడ్ రమేష్, క్రాంతి కుమార్, బొజ్జ సాయన్న, ఎండీ సద్దాం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, విష్ణువర్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

- జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



**మంచిర్యాల:** జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈవి 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర రూ.1లక్షతో 185 యూనిట్లు, ఈవి త్రిచక్ర వాహనం 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కలిపించి సగటు యూనిట్ ధర రూ.3లక్షలతో 91 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 60 శాతం రాయితీ, 40 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర రూ.3లక్షల నుంచి రూ.7లక్షల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1లక్ష 50వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షల రూపాయలకు లోబడి, వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21 నుంచి 50 సంవత్సరాలు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు, గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకం, బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుంచి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్, పాస్పోర్టు సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 24వ తేదీ లోగా ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్-3ఎ బ్లాక్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజన మ్యూజియం ప్రారంభం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్:** నార్నూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియంను జిల్లా కలెక్టర్ రాజర్షిషా బుధవారం ప్రారంభించారు. ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్‌తో కలిసి మ్యూజియాన్ని సందర్శించారు. గిరిజన వారసత్వాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి అయోగ్ డెల్టా ర్యాంకింగ్ గ్రాంట్ ద్వారా సుమారు రూ.15 లక్షల వ్యయంతో మ్యూజియాన్ని అందంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల గిరిజన తెగల సంస్కృతిని ప్రతిబింభించే బొమ్మలు, పెయింటింగ్స్, ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల అరుదైన కళాఖండాలను ప్రదర్శనకు ఉంచినట్లు వివరించారు. సందర్శకులకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రదర్శన వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మ్యూజియం నిర్వహణ బాధ్యతలను స్థానిక మహిళా సంఘాలకు అప్పగించినట్లు, ప్రవేశ రుసుము రూ.5 మాత్రమే నిర్ణయించినట్లు చెప్పారు. సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, యువత మ్యూజియాన్ని సందర్శించి గిరిజన సంస్కృతిని తెలుసుకోవాలని కోరారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఐటిడిఎ పీఓతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రవీందర్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, తహశీల్దార్ రాజలింగు, ఎంపీడీఓ గంగాసింగ్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఈఈ తనాజీ, సర్పంచ్ కావేరి, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



**మంచిర్యాల:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో 99 రోజుల కార్యాచరణ భాగంగా కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల వివరాలు తెలుసుకుని త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాయితీ గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించారు. మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 10వ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలనానరు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ నిరసన




**వేంసూరు:** గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను నేరుగా ప్రభుత్వం చెల్లించాలని, ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో వేంసూరు మండలంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు, సీఐటీయూ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని తహశీల్దార్ మాణిక్ రావుకు అందజేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్, సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులను రాజకీయాలకు అతీతంగా పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించి ప్రీమియాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనిఫాంలు అందించడంతో పాటు అర్హులైన కార్మికులను జూనియర్ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. హైదరాబాద్‌లో శాంతియుతంగా ధర్నా నిర్వహించేందుకు ఇచ్చిన అనుమతిని అర్ధరాత్రి రద్దు చేసి కార్మిక ఉద్యమాలను అణచివేయడం అన్యాయమని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జీపీ కార్మికులను నిర్లక్ష్యం చేయడం తగదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు చాట్ల దుర్గారావు, అప్పారావు, శేషగిరి, దైద సుధాకర్, రమేష్, విజయభాస్కర్, రావూరి పుల్లయ్య, రామదాసు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు 'నో'చెప్పాలి



**మంచిర్యాల:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ సంస్థ సహాయ పర్యావరణ ఇంజనీర్, నోడల్ అధికారి సిహెచ్. వీరేష్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ కెఎం డీఈడీ కళాశాలలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్"పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ద్వారా పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతుందన్నారు. భూమి, నీరు, జీవవ్యవస్థలకు నష్టం జరుగుతుందని తెలిపారు. రోజువారీ జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

